**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.28-12-2018.**

# దొంగతనం కేసుల్లో ఇద్దరు నిందితులకు 3 నెలలు జైలు శిక్ష

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని **పటమట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైం.నెం.306/2018, 341/2018 మరియు 576/2018 411 ఐ.పి.సి కేసులో** నిందితుడైన ఉంగుటూరు మండలం మానికొండ గ్రామానికి చెందిన చెల్లా ధనుష్ (19) మరియు పెనమలూరు మండలం తాడిగడప గ్రామం శ్రీనివాస నగర్‌కు చెందిన ఎగ్గ్ని హేమంత్ నాగసాయి (19)లపై ది.28.12.2018న 4వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున ఇద్దరు నిందితులకు 3 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఉంగుటూరు మండలానికి చెందిన చెల్లా ధనుష్ మరియు పెనమలూరు మండలం తాడిగడప శ్రీనివాస నగర్‌కు చెందిన ఎగ్గ్ని హేమంత్ నాగసాయి ఇద్దరు కలసి ది.19.5.18న విజయవాడ ప్రసాదంపాడులో ఉన్న ఒక ఇంట్లోకి చొరబడి, ఇంట్లో ఉన్న కొంత నగదు మరియు సెల్‌పోన్‌ను మరియు ది.6/7.6.18న అర్ధరాత్రి సమయంలో ప్రసాదంపాడు నందు రైల్వేస్టేషన్ వెనుకవైపు ఉన్న మరో ఇంట్లోకి చొరబడి ఇంట్లో ఉన్న సెల్‌ఫోన్ నగదు అలాగే ది.18/19.9.18న ప్రసాదంపాడు ఎస్‌విఆర్ సెంటర్ నందు మరో ఇంట్లో రెండు సెల్‌ఫోన్‌లు దొంగిలించడం జరిగింది. జరిగిన నేరాలకు సంబంధించి బాధితులు పామర్తి రామకృష్ణ, వెంపటి అరుణ్‌కుమార్ మరియు యలమంచిలి ప్రసాదరావులు పటమట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా కేసులు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా దొంగతనాలకు పాల్పడిన పై ఇద్దరు వ్యక్తులను గుర్తించి పటమట ఏస్ఐ శ్రీ సి.హెచ్.వెంకటేశ్వరరావు గారు ది.6.11.18న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుల్లో నిందితులైన చెల్లా ధనుష్ మరియు ఎగ్గ్ని హేమంత్ నాగసాయిలు కోర్టులో నేరం అంగీకరించనందున ది.28.12.2018న 4వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీమతి యు.ఇందిరా ప్రియదర్శిని గారు ఇద్దరు నిందితులకు 3 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

-- xx --